సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 19 । మార్చి । 2023



'గిరి' సూపర్ మార్కెట్

గిరిజన ఉత్పత్తుల మార్కెటింగ్‌కు విశాఖలో సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు జీసీసీ కృషి చేస్తోంది. 10లో



టికెట్ లేని వారిపై కేసులు

బెంగళూరు-భువనేశ్వర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌లో డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి శనివారం ఆకస్మిక టికెట్ తనిఖీలు చేశారు. 10లో



విమానాల పెంపునకు చర్యలు

కొత్త విమాన సర్వీసులు పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఆదేశించారు. 10లో


శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

విశాఖపట్నం జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08933-228221 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
భీమిలి	రూ.1,160/-	విశాఖపట్నం నార్త్	రూ.1,400/-
విశాఖపట్నం ఈస్ట్	రూ.1,400/-	విశాఖపట్నం వెస్ట్	రూ.1,400/-
విశాఖపట్నం సౌత్	రూ.1,400/-	గాజువాక	రూ.1,400/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

న్యూస్‌రీల్

జీ-20 సదస్సుకు హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు

డాబాగార్డెన్స్: విశాఖలో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న జీ-20 సదస్సుకు సంబంధించి హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్టు జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు తెలిపారు. జీవీఎంసీ కమాండ్ కంట్రోల్ సెంటర్ (0891-2869103/2869109), కలెక్టరేట్ (0891-2590102), పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని (94906 19460) హెల్ప్ డెస్క్ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అలాగే ప్రతిరోజూ ఎనిమిది మంది కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది సదస్సు జరిగే తేదీల్లో 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

విశాఖ విద్య: ఇంటర్ రెండో సంవత్సరం ఇంగ్లిష్ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో 78 కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షకు 31,678 మంది హాజరైనట్లు ఇంటర్మీడియెట్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారిణి పి.ఉమారాణి తెలిపారు. 409 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. నగరంలోని పలు కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. మాస్‌కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు సూచించారు.

మేయర్‌కు శుభాకాంక్షలు



మేయర్‌ను అభినందిస్తున్న జీవీఎంసీ ఉద్యోగులు

డాబాగార్డెన్స్: మేయర్‌గా రెండేళ్లు పూర్తి చేసుకున్న గొలగాని హరి వెంకటకుమారిని శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీ మహిళకు మేయర్ పట్టం గట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు రప్పించడం, వార్డుల అభివృద్ధికి వాటిని ఖర్చు చేయడం, కార్పొరేటర్లతో నిత్యం మమేకమై ఆయా ప్రాంతాల సమస్యల పరిష్కారానికి మేయర్ చేస్తున్న కృషిని కొనియాడారు. జీవీఎంసీ ఏవో పద్మజ, సూపరింటెండెంట్ తిరుమలరావు, శ్రీనివాస్, భవాని, మంజుల, మేయర్ పీఏ హెన్నా, ఏపీడీ సూర్యకళ తదితరులు ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు.

వివాదాలకు దూరంగా ఉండండి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి హితవు



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపి

విశాఖలీగల్: భార్యాభర్తలు వివాదాలకు దూరంగా ఉండి ఆనందమయ జీవితాలను గడపాలని విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తుల గోపి హితవు పలికారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో కుటుంబ తగాదాల ప్రత్యేక అదాలత్‌ను న్యాయమూర్తి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వ్యక్తిగత అభిప్రాయాలు, సరైన అవగాహన లేమి కారణంగా యువ జంటలు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ అదాలత్‌లో 37 కేసులు రాజీ అయ్యాయి. రెండు కోట్లు రాజీ రుసుము అవార్డు చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి కుమారి వాణిశ్రీ, విశాఖ జిల్లా న్యాయసేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి బులికృష్ణ పాల్గొన్నారు. కేసుల రాజీకి నాలుగు బెంచ్‌లు ఏర్పాటు చేశారు.



- రెట్టించిన ఉత్సాహంతో భారత్
- ఆస్ట్రేలియా సిరీస్ సమం చేసేనా?
- వరుణుడు ఆడుకుంటాడా?
- ఉత్కంఠలో క్రికెట్ అభిమానులు

విశాఖ స్పోర్ట్స్: భారత్–ఆస్ట్రేలియా జట్ల మధ్య రెండో వన్డే మ్యాచ్‌కు డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియం సిద్ధమైంది. ఇరు జట్ల ఆటగాళ్లు శనివారం విశాఖ చేరుకున్నారు. గతంలో ఇదే పిచ్‌పై ఆస్ట్రేలియా జట్టును ఐదు వికెట్ల తేడాతో ఓడించిన భారత్ జట్టు మరోసారి విజయంతో పాటు సిరీస్‌ను సొంతం చేసుకునేందుకు సిద్ధమవుతోంది. గతంలో వైఎస్సార్ స్టేడియంలో భారత్ జట్టు పది వన్డే మ్యాచ్‌లాడగా ఓ మ్యాచ్ రద్దయింది. ఓ మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. ఎనిమిది వన్డేల్లో ఓసారి వెస్టిండీస్ జట్టు విజయం సాధించగా.. భారత్ మిగిలిన ఏడు మ్యాచ్‌ల్లో విజయకేతనం ఎగురవేసింది. మొత్తానికి ఆతిథ్య జట్టుకు అచ్చొచ్చిన స్టేడియంగా మారింది. మూడున్నరేళ్ల తర్వాత ఇక్కడ వన్డే మ్యాచ్ జరుగుతుండటంతో అభిమానుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

ఇక్కడ టాస్ కీలకం

స్టేడియంలోని సెంటర్ పిచ్‌పై ఆదివారం మ్యాచ్ జరగనుండగా.. ఈ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉంది. గతంలో జరిగిన ఎనిమిది మ్యాచ్‌ల్లోనూ మూడుసార్లు మాత్రమే లక్ష్య నిర్దేశ జట్టు విజయం సాధించగా ఐదుసార్లు లక్ష్య ఛేదన జట్టే విజయం సాధించాయి. దీంతో భారత్, ఆస్ట్రేలియా జట్లకు టాస్ కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో విజయంతో భారత్ విశాఖలోనే సిరీస్ సాధించాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌ను సమం చేసేందుకు ఆస్ట్రేలియా జట్టు సిద్ధమవుతోంది.

వర్షం వస్తే...

ఉపరితల ద్రోణితో విశాఖలో వాతావరణం చల్లబడింది. శనివారం చిరుజల్లులు కురిశాయి. దీంతో స్టేడియం అంతటా కవర్లు కప్పి ఉంచారు. పిచ్‌తో పాటు ఔట్‌ఫీల్డ్‌లోనూ కవర్లతో మ్యాచ్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు. చినుకులు పడినా మ్యాచ్‌కు పెద్దగా అంతరాయం ఉండదు. స్టేడియం ఔట్‌ఫీల్డ్‌లో నీరు వెంటనే పోయేందుకు అత్యాధునిక డ్రైనేజ్ వ్యవస్థ ఇక్కడ అందుబాటులో ఉంది. ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తేనే మ్యాచ్‌పై ప్రభావం ఉంటుంది. ప్రేక్షకులను ఉదయం 11.30 నుంచే స్టేడియంలోకి అనుమతిస్తారు. 3.30 తరువాత స్టేడియంలోకి ఎవరిని అనుమతించరు.

మధురవాడలో తేలికపాటి వర్షం

మధురవాడ: మధురవాడ పరిసర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం తేలికపాటి వర్షం కురిసింది. దీంతో భారత్ - ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్‌పై నీలి మేఘాలు కమ్ముకున్నాయి. మూడున్నరేళ్ల తర్వాత మ్యాచ్‌ను చూసేందుకు దూరప్రాంతాల నుంచి అభిమానులు ఇప్పటికే విశాఖ చేరుకున్నారు. వాతావరణంలో మార్పుతో క్రీడాభిమానుల్లో ఆందోళన మొదలైంది.



వర్షం కురవడంతో పరదాలతో కప్పి ఉన్న క్రికెట్ స్టేడియం

విశాఖ చేరుకున్న భారత్-ఆస్ట్రేలియా జట్లు



విరాట్ కోహ్లి, హార్దిక్ పాండ్యా, రాహుల్, ఆస్ట్రేలియా ఆటగాళ్లు మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపా

గోపాలపట్నం: భారత్–ఆస్ట్రేలియా జట్ల క్రికెటర్లు శనివారం సాయంత్రం 5.30 గంటలకు విశాఖ చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయం టెర్మినల్ లోపల ఏసీఏ కార్యదర్శి గోపీనాథ్ రెడ్డి, స్వాగత కమిటీ అధ్యక్షుడు జియ్యాని శ్రీధర్ క్రికెటర్లను పుష్పగుచ్ఛాలు, గులాబీలు అందించి స్వాగతం పలికారు. నూతన ఇంటర్నేషనల్ టెర్మినల్ భవనం నుంచి క్రికెటర్లు బయటకు వచ్చారు. అప్పటికే చిరుజల్లులు కురుస్తుండటంతో.. క్రికెటర్లు వర్షంలోనే తడుస్తూ వారికి కేటాయించిన బస్సుల్లో హోటల్‌కు చేరుకున్నారు. అలాగే ఎయిర్‌పోర్టు వీఐపీ లాంజ్‌లో సునీల్ గవాస్కర్‌కు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఘన స్వాగతం పలికారు.



మహ్మద్ షమీ, చాహల్, అక్షర్, జడేజా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు మిచెల్ మార్ష్, గ్రీన్, ఇంగ్లిష్

ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

డాబాగార్డెన్స్: భారత్–ఆస్ట్రేలియా రెండో వన్డే క్రికెట్ మ్యాచ్‌కు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి(ఆర్టీసీ) అప్పలరాజు తెలిపారు. పీఎంపాలెంలోని స్టేడియంనకు వెళ్లే క్రికెట్ అభిమానుల సౌకర్యార్థం పాతపోస్టాఫీస్ నుంచి 25పీ, 25డీ, 25ఈ, విశాఖ రైల్వేస్టేషన్ నుంచి 25 ఆర్, 25జే, ఆర్కేబీచ్ నుంచి 25ఎం బస్సులు వయా హనుమంతవాక, జోడుగుళ్లపాలెం, ఐటీ సెజ్, లా కాలేజీ వరకు రాకపోకలు సాగిస్తాయని చెప్పారు. కూర్మన్నపాలెం నుంచి 111, 111వీ, పాత గాజువాక నుంచి 411వీ, ఎన్ఏడీ నుంచి 111వీ, 111, ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 222వీ, 222, 999 బస్సులు ఐటీ సెజ్ వరకు వెళ్తాయని.. అక్కడున్న స్పెషల్ బస్సుల ద్వారా క్రికెట్ స్టేడియానికి చేరుకోవచ్చన్నారు. మ్యాచ్ పూర్తయిన తర్వాత రాత్రి 9 గంటలకు స్టేడియం నుంచి బయలుదేరి ఆయా ప్రాంతాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేసినట్లు అప్పలరాజు పేర్కొన్నారు.

మ్యాచ్‌కు పటిష్ట బందోబస్తు

- రెండు వేల మంది అధికారులు, సిబ్బందితో భద్రత
- స్టేడియం పరిసర ప్రాంతాల్లో తనిఖీలు

దొండపర్తి: భారత్–ఆస్ట్రేలియా జట్ల మధ్య ఆదివారం జరగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు రెండు వేల మంది పోలీస్ అధికారులు, సిబ్బంది భద్రత ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

- క్రీడాకారులు ఎయిర్‌పోర్టు నుంచి వారు బస చేసే హోటళ్లకు వచ్చే వరకు, నగరంలో వారు ప్రయాణించే మార్గాల్లో ఏఎస్‌సీ, ఏసీ, ఆర్‌వోపీలతో తనిఖీలు చేపడుతున్నారు. రూట్ బందోబస్తులతో పటిష్ట భద్రత కల్పించారు.
- స్టేడియం చుట్టూ బారికేడింగ్ ఏర్పాటు చేశారు. స్టేడియంలోకి వెళ్లే అన్ని గేట్ల వద్ద ఏసీపీ స్థాయి అధికారులను నియమించారు. ప్రతి ఒక్కరినీ తనిఖీ చేస్తూ.. వారి టికెట్లను పరిశీలించి క్యూలో లోపలకు పంపించనున్నారు.
- స్టేడియంలో పర్యవేక్షణాధికారిగా డీసీపీ-1 సుమిత్ సునీల్ గరుడ్, స్టేడియం బయట పర్యవేక్షణాధికారిగా డీసీపీ-2 ఆనందరెడ్డి, మొత్తం ట్రాఫిక్ పర్యవేక్షణాధికారిగా డీసీపీ(క్రైం) జి.నాగన్నలను నియమించారు.
- స్టేడియం వద్ద మూడంచెల భద్రతతో పలు సెక్టార్లుగా విభజించారు. స్టేడియం లోపల, బయట, చుట్టూ ఉన్న బహుళ అంతస్తులు, రూఫ్ టాప్‌ల పైన పూర్తి భద్రత ఏర్పాట్లు చేశారు. జనసమ్మర్థం ఉండే చోటా ఎటువంటి అవాంతరాలు లేకుండా బందోబస్తు కల్పిస్తున్నారు.
- మ్యాచ్ జరుగుతున్న సమయంలో స్టేడియంలో ఎటువంటి దొంగతనాలు, ఇతర అపశృతులు జరగకుండా క్రైమ్ సిబ్బందితో నిఘా పెట్టారు.
- టికెట్లు లేదా ఎంట్రీ పాస్ కలిగి ఉన్న వారు మాత్రమే రావాలని పోలీసులు స్పష్టం చేశారు. నిర్దేశించిన గేట్ల ద్వారా రెండు గంటల ముందుగా స్టేడియంలోకి ప్రవేశించాలని సూచించారు.

వాహనచోదకులకు సూచనలు

- నగరం వైపు నుంచి స్టేడియానికి వచ్చే వీవీఐపీ, వీఐపీ వాహనచోదకులు ఎన్‌హెచ్ 16లో స్టేడియం వరకు ప్రయాణించి.. ఏ, బీ గ్రౌండ్లు, వీ కన్వెన్షన్లలో ఒక దానికి వారి పాసుల ప్రకారం చేరుకోవాలి.
- విశాఖ నుంచి స్టేడియానికి వచ్చే వారు ఎన్‌హెచ్ 16లో ప్రయాణించి స్టేడియం వద్ద గల ఓల్డేజ్ జంక్షన్ వద్ద ఎడమ వైపు తిరగాలి. సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలి.
- శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుంచి వచ్చే వారు కార్‌షెడ్ జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ పార్కింగ్ గ్రౌండ్‌కు చేరుకోవాలి. లేదా కార్ షెడ్ జంక్షన్ నుంచి ఎడమ వైపు తిరిగి మిథిలాపురి కాలనీ మీదుగా వచ్చి, ఎంవీవీ సిటీ డబుల్ రోడ్డు, పోలిశెట్టి వేణుగోపాలరావు మైదానాల్లో పార్కింగ్ చేసుకోవాలి.



స్టేడియంలో తనిఖీ చేస్తున్న బృందాలు

- నగరం నుంచి లేదా భీమిలి వైపు నుంచి బీచ్ రోడ్డు మీదుగా స్టేడియానికి వచ్చే వారు ఐటీ సెజ్ మీదుగా వచ్చి ఎంవీవీ సిటీ డబుల్ రోడ్డుకు చేరుకుని అక్కడ పార్కింగ్ చేసుకోవాలి.
- నగరం నుంచి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు ఎన్‌హెచ్ 16లో రాకుండా బీచ్‌రోడ్డులో వచ్చి ఐటీ సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డులో పార్కింగ్ చేయాలి.
- శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుంచి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు, మారికవలస, తిమ్మాపురం, ఐటీ సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డుకు చేరుకుని పార్కింగ్ చేయాలి.

బాంబ్ స్క్వాడ్ నిఘా

పీఎంపాలెం: స్టేడియం వద్ద ఏడీసీపీ సుబ్రహ్మణ్యం శనివారం బాంబ్ స్క్వాడ్ టీమ్‌కు సూచనలిచ్చారు. విశాఖ ఎయిర్ పోర్టు, క్రికెట్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్ నిఘా ఉంటుందని తెలిపారు.

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా చిరంజీవి

- రెండో ప్రాధాన్యత ఓటుతో విజయం
- బీజేపీ, పీడీఎఫ్‌లతో బయటపడిన టీడీపీ బంధం
- వారి ద్వారానే మెజార్టీ సాధించిన టీడీపీ మద్దతు అభ్యర్థి

సాక్షి, విశాఖపట్నం: మూడు శక్తులు ఏకమైనా ఏ ఒక్కరికీ పూర్తి మెజార్టీ రాలేదు. ఆ శక్తుల ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తే గాని విజయం దక్కలేదు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, పీడీఎఫ్ (వామపక్షాలు)ల మధ్య బంధాలు మరోసారి బయటపడ్డాయి. బయటకు ఏ పార్టీకి ఆ పార్టీ పోటీ చేస్తున్నట్లు కలరింగ్ ఇస్తూనే.. ఎన్నికల ప్రచారంలో మాత్రం లోపాయికారీ ఒప్పందాలకు తెరలేపారు. వీరి అప్రకటిత పొత్తులు, బంధాలు ఓట్ల లెక్కింపులో బహిర్గతమయ్యాయి. ఆ మూడు పార్టీల అక్రమ బంధాలు, పొత్తులు, రెండో ప్రాధాన్యత ఓట్లతో కలుపుకొని టీడీపీ మద్దతు ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం సాధించారు. ఆయన విజయాన్ని నిర్ధారిస్తూ శనివారం ఉదయం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

మొదటి ప్రాధాన్య ఓట్లలో రాని మెజార్టీ

ఈ నెల 16వ తేదీన ప్రారంభమైన ఓట్ల లెక్కింపులో మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఏ ఒక్కరికీ పూర్తిస్థాయి మెజార్టీ రాలేదు. పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయానికి 94,509 ఓట్లు కావాల్సి ఉంది. అయితే టీడీపీ మద్దతు అభ్యర్థికి 82,958 ఓట్లు, వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి 55,749 ఓట్లు వచ్చాయి. దీంతో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సి వచ్చింది. తక్కువ ఓట్లు సాధించిన స్వతంత్ర అభ్యర్థులను ఎలిమినేట్ చేసుకుంటూ.. మొత్తం 36 రౌండ్లలో ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. ఎలిమినేషన్ చేసిన 33 మంది ఇండిపెండెంట్ల ద్వారా 947 ఓట్లు.. బీజేపీ అభ్యర్థి మాధవ్ నుంచి 3,959 ఓట్లు, పీడీఎఫ్ అభ్యర్థి ద్వారా 6,645 ఓట్లు టీడీపీ అభ్యర్థి చిరంజీవిరావుకు రావడం గమనార్హం. బీజేపీ, పీడీఎఫ్ ద్వితీయ ప్రాధాన్యత ఓట్లతోనే టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు.



చిరంజీవిరావుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ మల్లికార్జున

బీజేపీ, పీడీఎఫ్‌లతో టీడీపీ లోపాయికారీ ఒప్పందం

టీడీపీ, బీజేపీ, పీడీఎఫ్‌ల బంధం కౌంటింగ్‌లో స్పష్టమైంది. బీజేపీ, పీడీఎఫ్‌లకు పడిన ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓటు మాత్రం టీడీపీకే రావడం ఇందుకు నిదర్శనం. ఎన్నికల ప్రచారంలోనే లోపాయికారీ ఒప్పందానికి తెరలేపారు. ప్రచారంలో తొలి ప్రాధాన్యత ఓటు తమకే వేయాలని, రెండో ప్రాధాన్యత మాత్రం టీడీపీ అభ్యర్థికి వేయాలని బీజేపీ, పీడీఎఫ్ అభ్యర్థులు ప్రచారం చేశారు. ఈ విషయం బహిరంగ రహస్యమే అయినప్పటికీ.. ఆ పార్టీ నాయకులు మాత్రం ఒకరిపై ఒకరు పోటీ ఆరోపణలు చేసుకొని కలరింగ్ ఇచ్చారు. టీడీపీ అభ్యర్థి విజయానికి అవసరమైన 11,551 ఓట్లలో బీజేపీ, పీడీఎఫ్‌ల నుంచే 10,604 ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు టీడీపీ అభ్యర్థికి రావడం గమనార్హం. ఇదిలా ఉంటే బీజేపీ అభ్యర్థి, గత ఎమ్మెల్సీ మాధవ్‌కు డిపాజిట్ కూడా రాకపోవడం విశేషం.

నైపుణ్యంతోనే వృత్తిలో రాణింపు

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేషసాయి

సబ్బవరం: న్యాయ విద్యార్థులు వృత్తిలో రాణించేందుకు నైపుణ్యంతో పాటు సీనియర్ల అనుభవాలు తోడ్పడతాయని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.వి.శేషసాయి అన్నారు. 'దేశ వ్యాపార ర్యాంకింగ్‌ను మెరుగుపరచడంలో వాణిజ్య న్యాయస్థానాల పాత్ర' అనే అంశంపై దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో శనివారం జాతీయ స్థాయి సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ న్యాయ విద్యార్థులంతా ట్రయిల్ కోర్టులో ప్రాక్టీస్ చేసి చట్టంపై ప్రత్యక్ష అవగాహన పొందాలన్నారు. వ్యాపారాలు, పర్యావరణ వ్యవస్థలకు సంబంధించి కాంట్రాక్టులు, వాటి అమలు, వివాదాల పరిష్కార ప్రక్రియలను అత్యవసరంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా అన్ని వివాదాలు, అపీళ్ల విచారణ వేగవంతం అవుతుందన్నారు. వర్సిటీ వీసీ ఆచార్య డాక్టర్ ఎస్.సూర్యప్రకాష్ మాట్లాడుతూ కమర్షియల్ కోర్టుల చట్టం-2015, కమర్షియల్ కోర్టుల సవరణ చట్టం-2018, నిర్దిష్ట సవరణ చట్టం-2018 అమల్లోకి రావడం వల్ల భారత్.. అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. భారత ప్రభుత్వ న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి నీరజ్ కుమార్ గయాగి, మాజీ సంయుక్త కార్యదర్శి రాఘవేందర్, హైదరాబాద్ ప్రిన్సిపాల్ స్పెషల్ కమర్షియల్ కోర్టు జడ్జి డాక్టర్ కె.పట్టాభి రామారావు, చీఫ్ జడ్జి జె.సెల్వనాథన్, పుదుచ్చేరి ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ కోర్టు జడ్జి రాధ, బెంగళూరు అడిషనల్ సిటీ సివిల్, సెషన్స్ జడ్జి ఎం.రాందాస్, సీనియర్ న్యాయవాది ఎ.సత్యప్రసాద్, ఏపీ మాజీ అడ్వకేట్ జనరల్ కృష్ణకుమార్ వెంకటచర్ల పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు.



జాతీయ సెమినార్‌లో జస్టిస్ శేషసాయి, న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్చ్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్: 08942-270919, 270944
పార్వతీపురం బ్రాంచి (బ్రాంచ్ కోడ్: 04231), పార్వతీపురం మన్యం జిల్లా. ఫోన్: 08963-221031

స్వాధీనతా ప్రకటన రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పార్వతీపురం బ్రాంచి (బ్రాంచ్ కోడ్ : 04231), హోటల్ శ్రీకాంత్ దగ్గర, పార్వతీపురం, మన్యం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 522006 యొక్క అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు తేది.19.09.2022 న డిమాండ్ నోటీసు జారీ చేయుటమైనది ఋణగ్రహీత : 1) మెస్సర్స్ ఎమ్ ఆ అర్ హెూమ్స్ లైఫ్ ఏల్స్, ... [illegible] ... కారిని నోటీసులో తెలియజేయబడిన బకాయి మొత్తం రూ.48,27,216.81 పై ... నోటీసు అందిన నాటి నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుట విఫలమైనందున ... సెక్షన్ 13(4) క్రింద ... తేది.14.03.2023 న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ... తేది.19.02.2023 నాటికి రూ.51,23,474.81 పై ... [illegible]

షెడ్యూల్ వివరములు [illegible]

తేది : 14.03.2023 సం/- ... అధీకృత అధికారి,
స్థలం : పార్వతీపురం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిజాముద్దీన్ -విశాఖ మధ్య వన్ వే స్పెషల్ రైలు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా నార్తర్న్ రైల్వే హజరత్ నిజాముద్దీన్-విశాఖపట్నం మధ్య స్పెషల్ రైలు నడిపేందుకు నిర్ణయించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. హజరత్ నిజాముద్దీన్-విశాఖపట్నం(04494) వన్ వే స్పెషల్ సోమవారం రాత్రి 9.25గంటలకు బయల్దేరి ఈ నెల 22వ తేదీ ఉదయం 9గంటలకు విశాఖ చేరుకుంటుంది. ఈ వన్‌వే స్పెషల్ రైలు ఆగ్రా కంటోన్మెంట్, గ్వాలియర్, విరంగణ లక్ష్మీబాయ్, బినా జంక్షన్, భోపాల్, ఇటార్సి, నాగ్‌పూర్, గొండియా జంక్షన్, దుర్గ్, రాయ్‌పూర్, కంతాబంజి, టిట్లాఘడ్, రాయగడ, విజయనగరం స్టేషన్లలో ఆగుతుంది. ఈ స్పెషల్ రైలు 18-స్లీపర్ క్లాస్, 2-థర్డ్ ఏసీ, 2-జనరల్ సెకండ్ క్లాస్ కం లగేజీ కోచ్‌లతో నడుస్తుంది.



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మధురవాడ బ్రాంచ్, విశాఖపట్నం
కార్ షెడ్ జంక్షన్, పోతినమల్లయ్యపాలెం, విశాఖపట్నం-530041. ఫోన్: 0891-2799568

[రూల్ 8(1)] **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, విశాఖపట్నం ... [illegible] ... రూ. 39,80,626.46 ... [illegible]

తేది: 17.03.2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు (1) శ్రీ ఈటి రామ్ శశి, (2) ఈటి శ్యామ్ సాగర్ (లేటు) వెంకట రమణమూర్తి గారి కుమారులు USA నివాసులు (3) శ్రీమతి తల్లిసెట్టి కిరణ్మయి W/o రామారావు, D/o (లేటు) ఈటి వెంకట రమణమూర్తి, ప్రకాశరావుపేట, విశాఖపట్నం నివాసులు ఇచ్చిన సూచనలు ప్రకారం ఈ బహిరంగ ప్రకటన జారీ చేయుటమైనది.

ఈ క్రింది షెడ్యూలులో వివరించిన గాజువాక SRO పరిధిలోని, కూర్మన్నపాలెం గ్రామం సర్వే నెం. 100/5 నందలి ఎ.0.30 సెంట్లు లేదా 1452 చ.గజాలు ఆస్తికి నా క్లయింట్లు సర్వాధికారులైన యజమానులు. వారి నాయనమ్మ (నాన్నమ్మ) లేటు శ్రీమతి ఈటి సత్యనారాయణమ్మ సదరు ఆస్తిని రిజిస్టర్డ్ దస్తావేజు నెం.2786/1972, తేది. 01.05.1972 ద్వారా పొందియున్నారు. ఆమె మరణానంతరం నా క్లయింట్ల తండ్రిగారైన ఈటి వెంకట రమణమూర్తి, మరియు ఆయన సోదరుడు మరియు 2 సోదరీమణులు మధ్యన పార్టిషన్ దస్తావేజు తేది. 15.08.1988 నిర్వహించటమైనది మరియు సదరు పార్టిషన్ ననుసరించి షెడ్యూలు ఆస్తిలో నా క్లయింట్స్ తండ్రి ... [illegible]

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 18.03.2023

ఎస్.వి.ప్రసాద్, అడ్వకేట్,
... విశాఖపట్నం. ఫోన్: 9059033344

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మురళీనగర్ బ్రాంచ్-10741
బ్యాంక్ స్ట్రీట్, ... విశాఖపట్నం-530009. ఫోన్: 0891-2546779

బహిరంగ వేలం ద్వారా వాహనము వేలం/అమ్మకం

నెం.	రిజిస్ట్రేషన్ నెంబరు	కంపెనీ	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1.	AP31TVB1169	TATA ZEST	Feb-2017	2,00,000/-	20,000/-

ఋణగ్రహీత: శ్రీ ... [illegible]

1) వాహనం తనిఖీ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 0891-2546779, 8928310741
2) ధరావత్తు సొమ్మును NEFT ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మురళీనగర్ బ్రాంచ్ అకౌంట్ నం. 107411980050000, IFSC Code: UBIN0810746 కు చెల్లించవలెను.
3) వేలం జరుగు ప్రదేశం: మురళీనగర్ బ్రాంచ్, వేలం తేది: 06-04-2023, మధ్యాహ్నం 12.00 గంటలకు
4) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-
5) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" అను పద్ధతిలో విక్రయించబడును.
6) వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంకుకు పూర్తి సర్వాధికారాలు కలవు.

తేది: 18.03.2023 సం/- అధీకృత అధికారి

రికవరీ ఆఫీస్ వారి కార్యాలయం -II
డెట్స్ రికవరి ట్రిబ్యునల్
(డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, (ఆర్థిక మంత్రిత్వశాఖ - భారత ప్రభుత్వం)
నెం. 31-31-21, నారాయణభవనం, సాయిబాబావీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530 020
ఫోన్:0891-2957045, ఇ-మెయిల్ ఐడి :ro2.drtvpatnam@gmail.com

ఒ.ఎ.నెం. 834/2016 లోని ఆర్.పి. నెం. 20/2016
బ్యాంక్ ఆఫ్ ఇండియా, సూర్యాభాగ్, విశాఖపట్నం
Versus
మెసర్స్ M M ట్రాన్స్‌పోర్ట్స్, ... మరియు ఇతరులు

విషయం : ఇ-వేలం వాయిదా

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ... తేది. 30-12-2022 న జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https:// www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 20-02-2023 తేదిన జరుపవలసిన షెడ్యూలు ఆస్తుల ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం తేది.07-03-2023, 21-03-2023కు వాయిదా వేయడమైనది, 17-02-2023, 03-03-2023 నాటి వాయిదా ఉత్తర్వుల ప్రకారం 13-04-2023కు వాయిదా వేయడమైనది.
2) ధరావత్తు మరియు బిడ్స్ సమర్పించుటకు ఆఖరి తేది. 11-04-2023 మరియు బిడ్స్ హార్డ్ కాపీలను సమర్పించుటకు ఆఖరి తేది. 12-04-2023. తేది.30-12-2022 తో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు నియమ నిబంధనలలో ఎటువంటి మార్పు లేదు. (... విశాఖపట్నం వద్ద తేది. 18-03-2023న జారీచేయడమైనది)

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ అధికారి

సండే క్లాసిఫైడ్స్ సాక్షి



FREE TRAINING
■ Praise The lord పేద అమ్మాయిలకు Hyd- కూకట్‌పల్లిలో ఫ్రీ-వసతి, HR మేనేజర్ + మీడియా ప్లానర్+డిజి॥ మా॥+ కంప్యూటర్ అకౌంట్స్ + ప్రొఫెషనల్ కోర్సులు 120డేస్ ట్రైనింగ్ తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ ఆదాయం. డిగ్రీ + స్మార్ట్ ఫోన్ మస్ట్: Ph: 9182242932 [HA-2439]

HOME TUTIONS
■ S.S.Home Tutions LKG - PG SSC / CBSE / ICSE, Inter (IIT / NEET / EAMCET, + 1, +2), Dip & B.Tech (all Bran). Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 3987]



■ గుంటూరుసిటీ,గోరంట్ల,లాం,JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, స్వాపైటీ, భావ్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6537]

CONSTRUCTION & INTERIOR DESIGN
■ మీకున్న స్థలంలో ఇల్లు, విల్లా, డుప్లెక్స్ బిల్డింగ్స్ GVMC ప్లాన్ అప్రూవల్‌తో కట్టించి & ఇంటీరియల్ డిజైన్, Modular కిచెన్ చేసి ఇవ్వబడును. ఫోన్: 96424 06518 [V- 775050]

COMMERCIAL SPACE FOR SALE
■ For Sale - Commercial Luxury Hotel Apartment @ Bheemili Beach Front - East facing - 5 Floors. Contact : 98666 99996 [V- 10306]

COMMERCIAL PLOT FOR SALE
■ 195 Sqys. North Facing Commercial VUDA Plot on. 100 Ft. Double Road Near Kommadi Junction, Madhurawada. Ph : 98496 88299 [V- 5660]

FLAT FOR SALE
■ 2 BHK 1070 Sft. N/F Flat for sale at Good Locacity. Facing Kailasagiri Hills. Sector - 8, MVP Colony, 2 Baths, with Wooden Cupboards. Ph : 80080 56275 [V- 10327]

■ Highway facing N/F and E/F 3 BHK 1350 Sft. 2 BHK 1025 Sft Flats for sale at Vellanki, Anandapuram with lift, Gen, Car Park. Ph : 99666 71599, 90591 48254 [V- 10307]

■ Luxury Flat For Sale 3 BHK at Kommadi 1345 Sft E/F, 1290 W/F Near Madhurawada. Cont : 98487 98168, 95333 97115 [V-1775]


■ NAD Kakani Nagar, Nr. NH. Signal Deluxe Each Floor one Flat N/F, 1725 Sft. @ 5299/- Per Sft + Aminities, No GST. Ph : 92466 48177 [V- 2437]

■ 2BHK, E/ Facing 1010 Sft. Varshini Towers B Block 201, Car Parking, Vepagunta. No Brokers, Interested buyers. Ph : 98856 83652, 99200 11869 [V- 10342]

■ 1235 Sft. 3 BHK, 3rd floor. S/F Petrol Bunk back side, yandada. 300 mtrs from main road, 5 Years old. Ph : 81211 56769, 94410 57358 [V- 10343]

■ 3 BHK E/F 1750 Sft. 5th Floor Kommadhi Gayatri College, 1 BHK 600 Sft N/F Tagarapuvalasa, Nr. NH-5, 5th Floor. Ph : 98481 99093, 98491 57288 [V- 5654]

2 & 3 BHK FLATS FOR SALE



In the HEART of the City
PEDDA WALTAIR
VISAKHAPATNAM
GROUND AND FIRST FLOOR FLATS AVAILABLE ONLY
- 10,000 Sft Club House
- Terrace Swimming Pool
- Gym
- Walking Track
- Party Hall with Indoor Dining
- Round the Clock Security with CCTV
- Children's Play Area
- Landscaping Gardens
- Guest Rooms
- Parking in Cellar & Sub-Cellar

LOANS AVAILABLE
"OCCUPANCY CERTIFICATE" RECEIVED FROM GVMC
73825 16799
76749 09606
E-Mail: customers. gayathriestates@gmail.com
Website : www.gayathriestates.com



2 BHK FLATS FOR SALE @ USHODAYA JUNCTION MVP COLONY 9030339797

■ పెందుర్తి ప్రశాంతినగర్‌లో 2 BHK 1110 Sft N/F 3 BHK 1390 Sft. S/F Flats అమ్మకంనకు కలవు. ఫోన్ : 98857 08968, 88860 78968 [V- 5659]

■ 1300 Sft, 3 BHK, First Floor, West Facing, With Furnished Work, Full Vastu. Lift, Car Parking, Genereter. 80 feet, Novadhaya Road, Madhurawada, VSP. 98499 16066, 90002 81055 [V- 775158]

■ అక్కయ్యపాలెంలో 2 BHK ఫ్లాట్ రూ.45 లక్షలకే అమ్మకం. E/F, గ్రౌండ్ ఫ్లోర్, 2 వీలర్ పార్కింగ్, 80 ఫీట్ రోడ్, మహారాణిపేట పార్లర్ దగ్గరలో. ఫోన్: 88941 99419 [V- 11510]

■ చినముషిడివాడ మెయిన్‌రోడ్ దగ్గరలో 167 గ॥లో 3 ఫ్లోర్ బిల్డింగ్, ఫ్లోర్‌వైజ్ అమ్మబడును. 3BHK, 1500 Sft. N/F డీలక్స్ ఫ్లాట్, కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యం కలదు. రేటు అవ్వపై. ఫోన్: 98867 07382 [V- 614]

■ Dlx. Flat for sale, 1110 Sft. 2BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 10267]

HOUSE FOR SALE
■ వేపగుంట దగ్గర లక్ష్మీపురంలో 3 ఫ్లోర్స్ ఇండివిడ్యువల్ హౌస్ (సెల్లార్ + 2 ఫ్లోర్స్) అమ్మకంనకు కలదు. సంప్ర : 98856 24423, 77026 39416, 81423 32603 [V- 776903]

■ పెందుర్తి జాత్రాదలో 150 చ॥గ॥ ఇండివిడ్యువల్ సెల్లారు + హౌస్ (2 BHK) N/F, S/F, 30' రోడ్ హైవేకి 200 మీటర్ల దూరం మరియు 6 లైన్స్‌కి 1/2 కి.మీ దూరంలో అమ్మకం. ఫోన్: 99493 47651, 85229 04114 [V-10280]

FLAT FOR SALE
SUJATHA NAGAR
TEACHERS LAYOUT,
2 KM FROM BRTS ROAD
2 BHK-1120 Sft. (4 Yrs Old)
EAST FACING, 3rd FLOOR WITH FALSE CEILING
Rate @ 32 Lakhs
Ph: 9866029485

FLATS FOR SALE
2 BHK DELUXE FLATS FOR SALE
ONLY WEST FACING
READY TO OCCUPY
P.M.PALEM, Last Bus Stop.
Ph: 9393 389 389

FLATS FOR SALE
1350 sft EAST & WEST facing @ SEETHANNA GARDENS near Punjab Hotel Jn.
MADHAVADHARA
contact: 95502 55999

FLAT FOR SALE
4 BHK 2000 Sft. Duplex Flat and 1000 Sft 2 BHK Flats at Marripalem, FCI Nagar Colony, Near R&B Jn. 3 BHK 1500 Sft East facing Adjacent to MK Senate at P.M.Palem and 2 BHK 900 sft West facing Revallapalem, Bakkannapalem Road. Cont : RAVISASTRY
99896 35405

FLAT FOR SALE
- Gated Community Premium Deluxe Flats
- Ready to Occupy
- Quality Constructions Approvel by GVMC & VUDA
- 2 BHK 1250 SFT & 3 BHK 1512 SFT E/F 100% Vastu

BOTTAVANIPALEM, MADHURAWADA
70134 09070, 93229 95678

■ House in 10.75 Cents in North - East corner in Commercial Area, Location : Narsipatnam, Venkunaidupeta - 1st Lane, 1st House. Ph : 93929 39255, 91214 51971 [V- 775214]

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780426]

■ Vizianagaram, Vuda Colony, House for Sale, 217Sqyds. Genuine Buyers. Rs 75L. Contact 9869051877/ 9392600339 [H-793461]

■ విశాఖపట్నం మురళీనగర్ నందు గల పద్మ కాంప్లెక్స్‌కు 100 మీటర్ల దూరంలో మెయిన్ రోడ్‌కు ఆనుకుని ఉన్న SSP రెసిడెన్సీ నందు Double Bedroom house (1045 Sft.) అమ్మకమునకు కలదు. సంప్ర: 9515218373. [C-781466]

LAND FOR SALE
■ మాకవరపాలెంలో జెడ్.పి.హైస్కూల్ ఎదురుగా టీచర్స్ కాలనీలో 5.25 సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. Cont : సిహెచ్. శాలిని : 80197 08939, 88970 52431 [V- 791151]

■ విశాఖలో పరవాడ దీపాంజలినగర్ ఎదురుగా VUDA వెంచర్స్ ఆనుకొని 17 ఎకరాలు భూమి అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర : 96761 96983 [V-1761]

■ For Sale Single bit prime Land of 163 Acres. Clear title. Near Highway. road-front. Excellent environment for living, business and agriculture. Red soil with high iron content. Nawabpet (V),Chityala(M),Jayashankar Bhupal pally (D). Contact: 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26338]

LAND FOR SALE



అచ్యుతాపురం రైల్వే స్టేషన్ నుండి 13 Kms. దూరంలో జీచ్‌రోడ్ నందు సర్వే నెం. 203-3 భాగ్యశ్రీ మరియు సాయిరాం రొయ్యల హేచరీసని ఆనుకొని ఉన్న 2.67 ఎకరాల భూమి అమ్మకమునకు కలదు.
73822 47459

ICONICA GRANDE LUXURY GATED COMMUNITY
in 17 Acres
only 138 VILLAS
(VILLA no V-54) North Entrance 3465 sft
Visit our site in Google/Youtube
ICONICA GRANDE@ MADHURAWADA
9856521234, 99084 83664

శ్రీ శాంతి లే అవుట్
గంట్యాడ (భోగాపురం ఎయిర్‌పోర్ట్) దగ్గరలో 3 1/2 ఎకరాలు కన్వర్షన్ ల్యాండ్, 1 ఎకరం, 2 ఎకరాలు మరియు సైటులు అమ్మకానికి కలవు.
94401 22503

■ 60 సెంట్లు భూమి అమ్మకం. 10 అడుగుల రోడ్డు, అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, లక్కవరం జంక్షన్‌లో కలదు. ఫోన్ : 86395 53662 / 90001 88242 [V- 10273]

భూమి అమ్మకం
■ తాళ్ళపాలెం నుండి నర్సీపట్నం వెళ్లే రోడ్‌లో కొండల అగ్రహారం గ్రామంలో R&B రోడ్డుకు 40 అడుగుల దూరంలో, ఏలేరు కాలువ గట్టుకు ఆనుకొని 2 ఎకరాల 77 సెంట్లు పామ్ ఆయిల్ తోట చుట్టూ ఫెన్సింగ్, గేటు, రెండు బోర్లు, Agl. కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. ఫోన్: 99484 53999, 79898 07325 [V- 10345]

PLOT FOR SALE
■ 220, 300, 400 గజాల వుడా అప్రూవ్డ్ స్థలము భోగాపురం హైవే సమీపంలో అత్యాధునిక డెవలప్‌మెంట్స్‌తో అమ్మకమునకు కలవు. సంప్రదించండి : 93941 43777 [V-1785]

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి దగ్గరలో 20 ఎకరాల కొబ్బరి తోటలో Open ప్లాట్స్ కలవు. బీచ్‌కు సమీపంలో. సంప్రదించండి : 88864 64566, 79818 07460 [V-11507]

■ తగరపువలస దివీస్ కంపెనీ దరి ట్రైకాన్ లే ఔట్‌లో DTCP Approved, 415 Sqyds North East Corner. Ct. : 83319 91683, 86391 81898 [V- 2436]

■ షీలానగర్ హైవే నుండి 4 కి.మీ దూరంలో కేవలం 14,000/- రూ॥ ఇల్లు స్థలములు అమ్మకంనకు కలవు. ఫోన్ : 85550 51919, 85199 33133 [V- 775201]

■ 712 Sq.yds inside Layout DTCP On NH-16 in Bhogapuram, Near Nathavalasa Toll (Near Bhogapuram International Airport. Owner : 86185 45423, 95350 16500 [V- 775213]

■ SPOT REGISTRATION VMRDA & RERA Approved Plots sale at Santhapeta, Nr. Kothavalasa with All good world Class Amminities. Ph : 99492 33989 [V- 775165]

■ "సగం రేట్లుకే ఇండ్ల స్థలాలు కలవు. కొత్తవలస మేజరు పంచాయితీలో 30 అ॥ తార్‌రోడ్, డ్రైనేజ్, గార్డెన్, కాంపౌండ్ వాల్ మెయిన్ గేట్‌తో. సంప్ర : వర్మరాజు బీమాళి : 85001 90854 [V- 2240]

■ Vuda Plot for sale. 200 Sq.yds, Legend Peak (West facing), Ramavaram Village, Beside Highway 6 Line Road, Anandapuram, Visakhapatnam. Ph : 97013 33899 [V- 1762]

■ భూమిపై పెట్టుబడి భవిష్యత్తుకు రాబడి కె.కోటపాడులో ఫామ్ ల్యాండ్ ఒక గజం రేటు Rs. 4,500/- DTCP Approvalతో వెంటనే Spot రిజిస్ట్రేషన్. ఫోన్: 95420 63328, 70133 86145 [V- 10325]

TO-LET
House for Rent @ Madhavadhara VUDA Colony, 2 BHK 1750 Sft. Individual House with Compound wall, Car Parking and 24 Hrs. Water Supply. Contact : K.Shanmukheswara Rao
92466 70970

■ భోగాపురం హైవేకి అతి చేరువలో మెయిన్ రోడ్డుకు సమీపంలో మామిడి మొక్కలతో ఉన్న లేఅవుట్‌లో గజం కేవలం 2999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 93815 47277 [V- 10309]

■ GVMC లంకెలపాలెం దగ్గర పెద ముషిడివాడలో న్యూ లే అవుట్ నందు గజం కేవలం 7500/- మాత్రమే. ఓపెన్ ప్లాట్స్ / కన్‌స్ట్రక్షన్. ఫోన్ : 99122 33423 [V-10293]

■ భోగాపురం Airport కి అతి చేరువలో NH-16 కి అతి దగ్గర్లో అతి తక్కువ ధరల్లో Plots (ఇల్లు స్థలాలు) కలవు. గజం ధర రూ.2,999/- మాత్రమే. ఫోన్: 88855 99720 [V- 10326]

■ ఒక గజం రూ. 6, 7, 8 వేలు మాత్రమే తిరుపతి స్మార్ట్ సిటీకి 9 K.M దూరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళు మెయిన్ రోడ్డుకి లిమిటెడ్ ప్లాట్స్ కలవు.8639604626. [T-4061]

RENT
■ Commercial Building for Rent. 1st Floor 2500 Sft, 2nd Floor 25000Sft, 3rd Floor 1495 Sft in Prime area, Tirupati, 83280 37330. [T-2084]

SHOP FOR RENT
■ Shop for Rent, Near to RTC Complex, Asilmetta Area, Contact : 90000 00746 [V- 775176]

TO-LET COMMERCIAL
■ Commercial Indp. House, 3000 Sft. Rent / Long Lease, besides Petrol bunk, Nr. Sangam Office, Akkayyapalem Main Road. Ph : 63051 36877 [V- 4116]

TO - LET
■ 3 BHK N/F G/Floor Specious House Near Co-operate Bank, Seethammadhara Main Road, VSP. Cont : 99635 32505 [V- 745]

■ West facing 3 BHK 1500 Sft. Flat with Interiors at MVV City yandada is available for Rent. Ph : 98490 27362 [V- 5661]

■ House For Rent : 2 BHK, 1 BHK Fully Furnished with AC's at NAD Junction Families / Companies / Single. Cont : 96868 09305, 99666 66659 [V-7377]

■ 2 BHK 1171 Sft 2nd Floor, Fully Furnished Flat 24 Hrs Water, Carparking @ Gangavaram Port Road Gajuwaka. Cont : 77024 24258 [V-4058]

■ ఎండాడ పెట్రోలు బంకు వెనుక 500 మీటర్ల దూరంలో వివేకానంద కాలనీలో శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ నందు రెండవ ఫ్లోర్ 1645 S.Ft 3BHK ఇల్లు అద్దెకు కలదు. సెల్: 7995995899 [S-756385]



■ Cibil Score Corrections and Rectification Services Provided at S ROCKS FIN SERV, Shop No.B4, Pavan Enclave Dabagardens, VSP. Ph : 90003 58739 [V- 775221]

CHANGE OF NAME
I Smt. BATHINA LAKSHMI JYOTHI, W/o. Bathina Srinivasa Raju, D.No.1-111-17/1, Plot No MIG-140, Sector No.8, M.V.P. Colony, Visakhapatnam- 530017. have changed my Name from BATHINA LAKSHMI JYOTHI (Old Name) to SEELABOYINA LAKSHMI JYOTHI (New Name) hence after all my documents and correspondence will continue with my New Name SEELABOYINA LAKSHMI JYOTHI.

CHANGE OF NAME
I, SRI SUDHA VALLABHANENI, D/o. Vallabhaneni Ramarao, W/o. Ravi Ravindra babu Resident of D.No.50-43-1/2/3, Sri NIvasam Apt. Flat No. 201, P&T Colony, Seethammadhara, Visakhapatnam - 530013. Change my name from SRI SUDHA RAVI (Old Name) to SRI SUDHA VALLABHANENI (New Name) hence forth I am being called as SRI SUDHA VALLABHANENI for all purposes.

ASTROLOGY
■ శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరదనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454 [H-793586]

BUSINESS OFFER
■ టైలరింగ్ వర్క్ క్లాత్ మెటీరియల్ ఇస్తాం. మీ ఇంటివద్దే కుట్టి మాకు ఇవ్వండి. నెల నెల ఆదాయం పొందండి. ఫోన్ : 73864 14014, 72878 04086 [V-778243]

■ ఇంటి నుండే PT/FT మీ పనికి ఆటకం లేకుండా పనిచేసుకుంటూ సంపాదించుకోండి. (విద్యార్థులు / ఉద్యోగస్తులు / నిరుద్యోగులు / రిటైర్డ్ పర్సన్స్ / గృహిణులు / వ్యాపారస్తులు. ఫోన్: 94948 83671 [V- 776818]

BEAUTY PARLOUR
■ లా ఫెమినాశ్రీ బ్యూటీ క్లీనిక్ NAD కొత్త రోడ్, నెలకి 30,000/- సంపాదించే బ్యూటీ పార్లర్ కోర్సు ఉచితంగా నేర్పబడును. ఫోన్ : 99890 73102 [V- 777000]

CATERING SERVICES
■ కనకమహాలక్ష్మి కేటరింగ్: వివాహాది శుభకార్యములకు, ఇతర పంక్షన్‌లకు క్వాలిటీ ఫుడ్ క్యాటరింగ్ కొరకు సంప్ర : కె.ఎస్. ప్రసాద్, మద్దిలపాలెం, వైజాగ్ : 98463 04680, 92471 29764 [V- 5655]

GOLD LOANS
■ SK Gold Takeover లోన్స్ : 5 లక్షలు ఆ పైన తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని బ్యాంకు / గోల్డ్ ఫైనాన్స్ / కోపరేటివ్ బ్యాంక్ నుంచి విడిపించి ఇంకొక బ్యాంక్ లో 72 పైసలు వడ్డీకి గ్రాముకి రూ. 4300 ఇప్పిస్తూ వడ్డీ కూడా సంవత్సరం వరకు కట్టకుండా లోను ఏర్పాటు చేయబడును. వ్యవసాయం ఉన్నట్లు ఆధారాలు అవసరం లేదు. @ 77021 54154 [V- 10268]

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 4181]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90108 92178 [V- 775172]

■ మధురవాడలో వృద్ధుల సేవలకై కొత్తగా నిర్మించిన వృద్ధాశ్రమం, మంచాన ఉన్న వారికి ఆధునిక వసతులు, డాక్టర్స్, ఆయాలు సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. AC, నాన్ AC, అటాచ్‌డ్ బాత్ రూమ్స్. సంప్ర : 99857 19292 [V- 11484]

SEPTIC TANK CLEAN
■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1776]

www.sakshi.com

T.V. REPAIR
■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-776905]



■ Wanted Teachers for VI-X (Eng, PHY, Biology, Social, Sal : 15k) LKG - V (Eng, Maths, EVS, Sal: 10k). Little Garden School, Townkotha Road, VSP-1. Ph : 98486 97336 [V- 5576]

■ విశాఖపట్నం పరవాడలో సెక్యూరిటీ గార్డులు 25 మంది కావలెను. 8 గం. డ్యూటీ, వీక్లీ ఆఫ్, జీతం: 13,500/- ESI & PF, సబ్సిడీపై భోజనం, నివాసం ఉచితం. ✆ 6309117775. [B-1193849]

■ విజయవాడలో ప్రముఖ హోంకేర్ ఆఫీస్‌కి వృద్ధులను, బెడ్‌పేషంట్ లను వారి ఇంటి వద్దే చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F కావలెను. జీతం 15-20K వసతి+భోజనం✆ 94942 25282, 72070 72559 [B-970]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795232]

■ Required Civil Engineer Office at Jyothi Nagar Near D-Mart Min.5 Years Exp. Salary : 25000/-. Contact : 94933 08283 [V- 775223]

■ ITI (or) అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. ట్రైన్‌లో పనిచేయుటకు కావలెను. ఫోన్ : 83283 75164 [V- 775224]

■ అనకాపల్లి మరియు విశాఖపట్నంలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీకి జీతం : 10,000/-. + PF, ESI. వయస్సు : 22-45 సం.లు, Qlf : 10th Pass/Fail. ఫోన్ : 77804 78285, 93929 96888 [V- 1786]

■ Wanted : Female DMO's (BHMS/ BAMS/Pharma-D), OT Tech, Pharmacist, Address : Gopalapatnam, Vizag. Ph : 89192 51313 [V-1782]

■ ప్రముఖ సంస్థలో ఆడి మరియు ఇన్నోవా కారు డ్రైవింగ్ చేయుటకు అనుభవం కలిగిన డ్రైవర్ కావలెను. సంప్ర : 86886 94878 [V- 2680]

■ కాస్మో క్లాసిక్ ద్వారకానగర్‌లో పనిచేయుటకు బ్యూటీషియన్స్ & బ్యూటీషియన్ హెల్పర్స్ కావలెను. (స్త్రీలకు మాత్రమే) టైమింగ్ : 10 AM - 8:30 PM. ఫోన్ : 96766 00666 [V- 4115]

■ Wanted Pharmacy Certificate for Medicals and Experience Male Staff for Medical Shop. Ph : 93939 42367 [V- 780463]

■ Fortune Properties Seethammadhara. Tele Callers & Sales Associates Male / Female Staff Required. Contact: 99125 71779, 99125 72778 [V- 778125]

■ Sales Engineer of Centrifugla Pumps / Experience Required for Office Located In Autonagar, Gajuwaka Apply to Suresh@nuwayengg.com or Whatsapp. resume to Phone No. : 99482 55665 [V- 5662]

■ ఆయమ్మ కావలెను. : మధురవాడలో గల ఒక క్లీనిక్‌లో పనిచేయుటకు ఆయమ్మ కావలెను. టైం 10am-8pm. ఫోన్ : 79897 12898, 79899 32178 [V- 10341]

■ రైల్వే స్టేషన్‌లో హౌస్‌కీపింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డులు, పెట్రోల్ బంక్ బాయ్స్, ITI, డిప్లొమో, CNC, కారు డ్రైవర్లు, ఫీల్డ్ సూపర్‌వైజర్ కావలెను. RSR, Vizag. వాట్సాప్ : 77029 59468 [V- 456]

■ Wanted Office Staff (M/F) and Receptionist (F) age 18 + yrs. Ph : 95819 01718 in Gopalapatnam [V- 776904]

■ Training & 100% Job Assistance on any Software Developer. Open New Batches 3 Months Training Period. Qlf : Any Graduation. Ph : 78931 11605 [V- 2659]

■ విశాఖపట్నం నందు లాడ్జిలో పనిచేయుటకు బెల్‌బాయ్స్ (M) కావలెను. జీతం : 8,000/- ఫోన్ : 92462 34599 [V- 2241]

■ SBI లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఎంప్లాయిస్‌గా జాబ్ చేయుటకు అడ్వైజర్స్, హౌస్ వైఫ్స్ కావలెను. Qlf : 10th, Income : 20 -30k P.M. Contact : 91216 24870 [V- 1780]

■ ఫర్నిచర్ డెలివరీ ఆటో నడుపుటకు డ్రైవర్స్ కావలెను. (జీతం : 16000/-) & హెల్పర్స్, సూపర్‌వైజర్ కావలెను. ఫోన్ : 77299 49079. [V- 10270]

■ Wanted Tutors for MECH, ECE, EEE, CSE, CIVIL, CHEMICAL., MATHS, PHYSICS, CHEMISTRY. Cont: 9110723438 [G-6310]

■ గ్రామీణ వికాస్ కేంద్రం సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్‌లో సేంద్రియ వ్యవసాయం మీద పనిచేస్తున్న ఒక స్వచ్ఛంద సంస్థ. 1.ఎక్స్టెన్షన్ ఆఫీసర్ -15 ఉద్యోగాలు జీతం: నెలకు రూ.8000-10000 క్వాలిఫికేషన్ : 10th పాస్, సేంద్రియ వ్యవసాయంలో ట్రైనింగ్ అయ్యి ఉండడం. 2. బిజినెస్ యూనిట్ మేనేజర్ -3 ఉద్యోగాలు జీతం: నెలకు రూ.18000-20000 క్వాలిఫికేషన్: డిగ్రీ పాస్ (Ag B.Sc), సేంద్రియ వ్యవసాయంలో శిక్షణ పొంది పని ప్రదేశాలు : ఏలూరు జిల్లా, అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా, Resume పంపించవలసిన ఇమెయిల్ అడ్రస్: gvkrecruitment@gmail.com. [S-1156949]

■ సేఫ్టీ ఆఫీసర్, స్విమ్మింగ్ పూల్ ఎటెండెంట్, కుక్స్, బచ్చర్స్, క్లీనర్స్, ఛార్జర్స్, పెస్టికం ట్రోలర్స్, అసిస్టెంట్ హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్, వెయిటర్స్, గార్డెనర్స్ ✆ 74996 07556 [B-964]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899 [HA-1117]

■ పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు పాండురంగా మెగా ఎస్‌క్రీమ్‌సిటీ నందు పనిచేయడానికి యువకులు కావలెను. జీతం+ఉచిత భోజనం+టిఫిన్ + రూమ్ వసతి కలదు. 9490165188, 7569852204 [HA-1043]

■ హైదరాబాద్ వృద్ధాశ్రమంలో పని॥కు రెసి॥ లేడీకేర్ టేకర్స్, రెసి॥ వంటవారు (వ: 35సం॥ ఆపైన) & ఆయాలు కావలెను. మంచి జీతం ఫ్రీ వసతి, భోజన సదుపాయం. సంప్ర: Ph: 9700006699, 7981467036. [H-793538]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని కి3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190652]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.